01ATP23FF_01ATP23FF.qxd 23-03-2023 PM 11:20 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 24 మార్చి 2023 పేజీలు : 04



నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న పల్లె తనయుడు క్రిష్ణకిశోర్

# పల్లె కుటుంబంతో నారా లోకేష్ ఆత్మీయ పలకరింపు

**ఓబుళదేవరచెరువు, మార్చి 23, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పల్లె కుటుంబాన్ని ఆత్మీయంగా పలుకరించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మూడు రోజుల పాటు లోకేష్ విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం పుట్టపర్తి నియోజవకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆయన కుమారుడు పల్లె క్రిష్ణకిశోర్, కోడలు పల్లె సింధూరరెడ్డిలు నారా లోకేష్ విడిది కేంద్రం వద్ద కలిశారు. ఈ సందర్భంగా లోకష్ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. క్రిష్ణకిశోర్‌తో భవిష్యత్తు రాజకీయాలపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం పల్లె రఘునాథరెడ్డితో పుట్టపర్తి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర విజయవంతం చేయడంపై చర్చించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలపై ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని పల్లెకు సూచించారు. పల్లె కుటుంబ సభ్యులు నారా లోకేష్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. పల్లె వెంట వ్యక్తిగత సహాయకడు పల్లపు ధనుష్‌భార్గవ్ ఉన్నారు.

# జీడిపల్లి నిర్వాసితులకు పరిహారమిచ్చి పునరావాసం కల్పించండి

**-సీయం వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిను కోరిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**

**ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలోని బెలుగుప్ప మండలం జీడిపల్లి గ్రామంలో నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, వారికి పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం ద్వారా వెంటనే చర్యలు చేపట్టి వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను కోరినట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రిను మర్యాదపూర్వకంగా పలు కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. జీడిపల్లి రైతులు తమ భూములను, ఇళ్లను జీడిపల్లి రిజర్వాయర్ కోసమని త్యాగం చేశారని వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద చెల్లించాల్సిన పరిహారం, పునరావాసం ఇప్పటి వరకు అందలేదని వివరించగానే వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత కార్యదర్శులకు సదరు సమస్య పరిష్కరించి నివేదికలు తనకు సమర్పించాలని ఆదేశించినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. పరిహారం చెల్లింపు విషయంలో ఎమ్మెల్సీ తో సంప్రదింపులు జరుపుతూ ముందుకెళ్లాలని సూచించారని వివరించారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పోస్టులు మంజూరు చేయండి :**

ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ముదిగుబ్బ, గుడిబండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను 2009 సంవత్సరంలో మంజూరు చేశారని కానీ ఇప్పటివరకు ఆ కళాశాలలకు పోస్టులు మంజూరు చేయలేదని కేవలం పార్ట్ టైం లెక్చరర్స్ ద్వారా కళాశాలలు నిర్వహించబడుతున్నాయని రెగ్యూలర్ పోస్టులను వెంటనే మంజూరు చేయాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను కోరినట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. ఈ విషయంలో తాను గతంలో ముఖ్యమంత్రికు లేఖ రాశానని దీంతో స్పందించిన విద్యాశాఖ పోస్టుల మంజూరుకై ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపగా ఆర్థికశాఖ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉందని తెలిపిందని సీయంకు వివరించడం జరిగిందన్నారు. ఆయా కళాశాలలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే మంజూరు చేయాలని కోరగా సీయం స్పందించి ఆ ఫైల్‌ను తన వద్దకు పంపాలని ఆయా శాఖల కార్యదర్శులను ఆదేశించడమే కాకుండా పోస్టుల మంజూరుకై తగిన ఉత్తర్వులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు.



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డితో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

# విధివంచిత కుటుంబాలకు గోనుగుంట్ల ఆర్థిక సాయం



బాదిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న గోనుగుంట్ల

**ధర్మవరం టౌన్, మార్చి 23 ప్రభాతవార్త**

విధి వంచనకుగురై యజమానులను పోగొట్టుకున్న 10 కుటుంబాలకు మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆర్థిక బరోసా కల్పించారు. బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లో గురువారం సుడిగాలి పర్యటన చేసిన గోనుగుంట్ల బాదిత కుటుంబాలవద్దకు స్వయంగా వెళ్లి పరామర్శించి నగదును అందజేశారు. ఇటీవల బత్తలపల్లి సమీపాన జరిగిన ఆటో ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలతో పాటు వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలను సైతం ఆయన పరామర్శించి ఆర్థికంగా ఆదుకున్నారు. పోట్లమర్రి గ్రామానికి చెందిన బత్తల మల్లేసు ఆటో ప్రమాదంలో మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేలు అందజేశారు. చెడిపోతుల కాటమయ్య, ఈడిగ ఆదిమూర్తిలు గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాలకు రూ.10వేల ప్రకారం ఆర్థిక సాయం చేశారు. గొట్లూరు గ్రామానికి చెందిన దాసరి ఈశ్వరయ్య ఆటో ప్రమాదంలో చనిపోగా ఆయన కుటుంబానికి రూ.25 వేలు అందజేశారు. ఆక్రమణ పేరుతో పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన తలారి లింగమ్మ ఇంటిగోడను కూల్చివేసిన విషయం తెలుసుకున్న గోనుగుంట్ల ఆమెను ఓదార్చి రూ.25 వేలు నగదు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కాలువపై నిర్మించుకున్న వైసిపి నాయకుని గోడ కూల్చకుండా నిరుపేద లింగమ్మ ఇంటిని కూల్చడం అనైతికమన్నారు. తాము అధికారంలోకి వస్తే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో ప్రమాదంలో మరణించిన స్థానిక శాంతినగర్‌కు చెందిన హాజీ పీరా కుటుంబం వద్దకు వెళ్ళి పరామర్శించి రూ.25వేలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన జక్కా సతీష్ కొడుకు సుభాష్ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముదిగుబ్బ మండలం నల్లాయకుంటపల్లికి చెందిన గాలి నారాయణస్వామి ఆటో ప్రమాదంలో మరణించగా అతని ఇంటివద్దకు పరామర్శించి రూ.25వేలు ఇచ్చారు. ఆటో ప్రమాదంలో మరణించిన వైఎస్ఆర్ కాలనీకిచెందిన ఆటో డ్రైవర్ నరసింహులు కుటుంబాన్ని ఓదార్చి రూ.25వేలు అందజేశారు. రాజేంద్రనగర్‌కు చెందిన ఫయాజ్ ఆటో ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలుసుకున్న గోనుగుంట్ల అక్కడకు వెళ్ళి రూ.25వేలు ఇచ్చారు. మృతుని కూతురు ఆటోప్రమాదంలో తీవ్రంగా గాయపడి చెన్నైలో చికిత్స పొందుతుండగావైద్య ఖర్చుల నిమిత్తం మరో రూ.25వేలు అందజేశారు. ఇటీవల కురిసిన గాలివానకు ఇల్లు కూలిపోగా ముదిగుబ్బ మండలం చెంచుగారిపల్లికి చెందిన రామ్మోహన్‌రెడ్డికి రూ.10వేలు ఇచ్చారు. ఎల్‌సికె పురంలో ఇటీవల వివాహమైన నూర్‌మహమ్మద్ దంపతులను గోనుగుంట్ల ఆశీర్వదించారు. పెళ్ళికానుకగా వారికి రూ.10వేలు ఇచ్చారు. శాంతినగర్‌కు చెందిన జక్కా సతీష్ కుమారుడు సుభాష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకుని వారి వద్దకు వెళ్ళి పరామర్శించారు. బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గోనుగుంట్ల మాధవయ్య ఇంటివద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్ఆర్ కాలనీలో మాజీ కౌన్సిలర్ సుజాత ఇంటిని సందర్శించి అక్కడి రాజకీయ పరిస్థితులపై ఆరా తీశారు. గొట్లూరు గ్రామంలోని రామాంజనేయులు ఇంటికి వెళ్ళి నూతన దంపతులైన ఆయన కొడుకు,కోడలును ఆశీర్వదించారు. శాంతినగర్‌లోని మల్లెల మహేష్ బాబు ఇంటిని కూడా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గోనుగుంట్లకు పలు చోట్ల ఘనస్వాగతం లభించింది. ఆయన వెంట డిష్‌రాజు, అరవిందరెడ్డి, తుంపర్తి పరమేష్, నరేంద్రరెడ్డి, నారాయణస్వామి, శ్రీనివాసులు, చిప్పల మల్లికార్జున, రహీంతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ డౌన్ ఫాల్ మొదలైంది

**- ప్రజలే కాదు సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా నమ్మటం లేదు**
**- అనురాధకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు**



విజయోత్సవాల్లో పాల్గొన్న పరిటాల సునిత

**రామగిరి, మార్చి 23 ప్రభాతవార్త**

సీఎం జగన్ పతనం ఎమ్మెల్సీ ఎన్నికలతోనే ప్రారంభమైందని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తమ స్వగృహంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంపై వారు హర్షం వ్యక్తం చేశారు. వెంకటాపురంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. వైసిపికి ఓటమి పరంపర టిడిపికి విజయాల జోరు కొనసాగుతోందని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లకు కార్యకర్తలు మిఠాయిలు తినిపించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా ఎన్ని క్యాంపు రాజకీయాలు చేసినా పంచుమర్తి అనురాధ గెలవడం ఒక చారిత్రాత్మక విజయమని పరిటాల సునీత, శ్రీరామ్‌లు అభిప్రాయ పడ్డారు. ఆమెకు మనస్పూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని గర్వంతో విర్రవీగుతున్న సీఎం జగన్‌కు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే మూడు ప్రాంతాల ప్రజలు బలమైన తీర్పు ఇచ్చే ఆయన పతనానికి నాంది పలికారని వారు అభిప్రాయ పడ్డారు. నిన్నటి వరకు సీఎం జగన్‌ను ప్రజలు మాత్రమే నమ్మలేదు అనుమానమని కానీ ఇప్పుడు సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా నమ్మడం లేదన్న విషయం స్పష్టంగా అర్థమైందన్నారు. సొంత ఎమ్మెల్యలను కాపాడుకునేందుకు క్యాంపు రాజకీయాలు పెట్టి, ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. చివరకు ఎమ్మెల్యేలు సరైన తీర్పు ఇచ్చారన్నారు. నిన్నటి వరకు వై నాట్ 175 అంటూ కుప్పంలో కూడా గెలుస్తామని ప్రగల్బాలు పలికి జగన్ ఇప్పుడు ఏం మాట్లాడతారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో 175 సంగతి అటు ఉంచితే నీ సొంత జిల్లాలో ఎన్ని సీట్లు వస్తాయో చూసుకో అంటూ చురకలంటించారు. రానున్న రోజుల్లో నీ పక్కన ఉన్న ఎమ్మెల్యేలంతా చేజారిపోవడం ఖాయమని, మీ పతనం ఇంకా ఏ స్థాయికి వెళ్తుందో చూసుకోవాలంటూ వ్యాఖ్యానించారు.

# జర్నలిస్ట్ శ్రీనాథ్‌రెడ్డి మరణం దిగ్బ్రాంతి కలిగించింది

**- సెవెన్ రోడ్స్ సంస్థ గుర్తుకు వచ్చింది - సామాజిక ఉద్యమ కారుడు టి.లక్ష్మీనారాయణ**

**అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో**

కడపకు వెళ్లినప్పుడు, కడప నడి బొడ్డులో ఉన్న సేవన్ రోడ్స్ సమీపించగానే గుర్తొచ్చే పేరు శ్రీనాథ్. ఆయన ఆఫీసు, ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేకరిగా ఆయన ఆఫీసు పంక్షని ంగ్‌లో ఉన్నా, అది పలువురు విలేకరులకు చిరునామాగా ఉండేది. కరవు పీడిత రాయలసీమ సమస్యలపైన, ప్రత్యేకించి నీటి పారుదల ప్రాజెక్టుల సమస్యలపైన ఆవేదన చెందే, స్పందించి ఆందోళనలు నిర్వహించే ఉద్యమకారులకు 1980, 90 దశకాల్లో ఆయన ఆఫీసు అడ్డాగా ఉండేది అని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు టి.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. నాటి కాంగ్రెస్ యువ నాయకులు, కొందరు అతివాద భావాలున్న వారు అక్కడ ఆఫీసుకి చేరి చర్చోపచర్చల్లో మునిగి తేలే వారన్నారు. నేను 1991-96 మధ్య కాలంలో కడపలో ఉన్నాను. సీపీఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆ సమయంలో శ్రీనాథ్‌రెడ్డితో పరిచయం ఏర్పడింది. ఆయన ఎపిడబ్ల్యూజెయు నాయకుడిగా కూడా ఉండేవారు. నేనెప్పుడూ ఆయన ఆఫీసు వద్ద పెద్దగా సమయం వెచ్చించలేదు. కానీ, వెనుకబడ్డ రాయలసీమ సమగ్రాభివృద్ధి పట్ల, మరీ ప్రత్యేకించి కృష్ణా నదీ జలాల మళ్లింపు-సాగునీటి ప్రాజెక్టుల సత్వర నిర్మాణం వంటి జీవన్మరణ సమస్యలపై అంకిత భావంతో కృషి చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంపై ఆయనకు గౌరవం ఉండేది. ఆ అభిమానం నా పట్ల కూడా కనబరిచేవారు, ఆ మిత్రత్వం నేటి వరకు కొనసాగింది అని లక్ష్మీనారాయణ అభిప్రాయ పడ్డారు. ఆయన అమరజీవి సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా ఉన్న కాలంలో ఒక ఫంక్షన్‌లో కలుసుకున్నాం. అదే ఆప్యాయతతో పలకరించారు అని తెలిపారు. ఆ రోజుల్లో కడప జిల్లా జర్నలిస్టులు, ఆనాటి రాజకీయ నాయకులతో పోటాపోటీగా నదీ జలాలు, ప్రాజెక్టుల సమస్యలపైన సంపూర్ణ అవగాహన కల్పించుకుని, క్రియాశీలంగా స్పందించేవారు. అలా ప్రోత్సహించిన జర్నలిస్టు ఉద్యమకారుడు శ్రీనాథ్‌రెడ్డి, చూడగానే మౌనమునిలా కనిపించేవారు. మృదుభాషి, నమ్రత ఉన్న స్నేహశీలి శ్రీనాథ్‌రెడ్డి మరణం దిగ్బ్రాంతి కలిగించింది. వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాని సామాజిక ఉద్యమకారుడు లక్ష్మీనారాయణ వెల్లడించారు.

**ప్రభుత్వ పథకాల ఫలాలు లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందిస్తే**

# ఎస్‌డిజి లక్ష్యాలు చేరుకోవచ్చు

**- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి**

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం వివిద సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోంని, ఈ పథకాలు, కార్యక్ర మాల ఫలాలు లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందేలా చూడడం ద్వారా ఎస్‌డిజి లక్ష్యాలను చేరుకోవచ్చని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొ న్నారు. గురువారం విజయవాడంలో రాష్ట్ర సచివాలయం నుండి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, స్కూల్ ఎడ్యుకేషన్, మహిళ మరియు శిశు సంక్షేమ ప్రభుత్వ పథకాల సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, విలేజ్ వార్డు సెక్రెటేరియట్, స్పందన గ్రీవెన్స్, గడపగడపకు మన ప్రభుత్వం తదితర పథకాల అమలుపై కలెక్టర్లు, జెసిలతో చీఫ్ సెక్రెటరీ డా.జవహార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, స్పందన హాలు నుండి జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుండి రీసర్వే పురోగతిపై కలెక్టర్లు, జెసిలతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.సాయిప్రసాదన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ బసంత్‌కుమార్, సర్వేఅండ్‌ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా వారు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై తగు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారును ఉద్దేశించి మాట్లాడుతూ, ఐదేళ్ళలోపు చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణుల్లో రక్తహీనత,పోషకాహారలోపం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాచించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రీ సర్వే పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని, హద్దురాళ్ళు నాటే ప్రక్రియ, గ్రౌండ్ టు థింగ్, డ్రోన్ ఫ్లయింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని రీ సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఎడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి లక్ష్మీకుమారి, విద్యాశాఖ అధికారి మధుసూధన్, వైద్యాధికారులు కుల్లాయప్ప నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# సమరోత్సాహంతో పని చేద్దాం

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయంపై దుర్గంలో సంబరాలు - ప్రభుత్వంపై వ్యతిరేఖత వ్యక్తం చేసిన ప్రజలు**
**- చంద్రబాబు పాలన అవసరం - సీయం జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలో వైసీపీ ఓటమి**
**- 2024 లో టిడిపి గెలుపుకు కంకణ బద్దలవ్వాలి - మాజీ మంత్రి కాలువ**



కేక్‌ను కట్ చేస్తున్న పొల్యూట్ బ్యూరో సభ్యుడు కాలువ

**రాయదుర్గం మార్చి 23 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమె ్మల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి చెంప పెట్టులాంటిదని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆయన రాయదుర్గం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యక్తమవుతున్న తీవ్రమైన వ్యతిరేకత, చంద్రబాబునాయుడి పాలన రాష్ట్రానికి అవసరమనే ప్రజల బలమైన కోరిక వల్లే పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఆఖండ విజయం సాధించిందన్నారు. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పరిధిలో ఉన్న 38 నియోజకవర్గాలలో వైసీపీకున్న వ్యతిరేకత తాజా ఫలితంలో స్పష్టమైందన్నారు. జగన్ సొంత జిల్లా కడపలో కూడా వైసీపీ ఘోరంగా ఓడిపోవడం టిడిపికి శుభ పరిణామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాక ముందే ఓట్ల నమోదు కార్యక్రమం నుంచి ప్రచారం వరకు తెలుగుదేశం పార్టీ కార ్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా పని చేయడం వల్లే విజయం సాధ్యమైందన్నారు. ఇదే ఉత్సాహంతో 2024 సాధారణ ఎన్నికల్లో రాయదుర్గంతోపాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కంకరణ బద్దులు కావాలన్నారు. నిర్లక్ష్యం, అత్యుతా ్సహం విడిచిపెట్టి రెట్టింపు కష్టంతో ప్రతి కుటుంబాన్ని కలవడంతోపాటు మళ్ళీ ఈ రాష్ట్రానికి చంద్రబాబునాయుడి పాలన అవసరాన్ని తెలియజెపా ్పలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల విజయంలో భాగసా ్వములైన పార్టీ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు నగల్లీ రాజు, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీన్లు లాల్లేప్ప, కురుబ హనుమంతు, కురుబ గిరిమల్లప్ప, హనుంతరెడ్డి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్‌కుమారి, క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం జిల్లా వాణిజ్య అధ్యక్షుడు గాజుల వెంటకేసులు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కడ్డిపూడి మహాబూబ్‌బాషా, క్లస్టర్ ఇంచార్జీలు ఇనాయత్, కాలవ సన్నన్న, కేపి దొడ్డి నాగరాజు, ధానవేంద్ర, ఆనందరాజు, పూజారి తిప్పయ్య, వేణు, కరెన్న నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అక్కమ్మ అమ్మవారి జాతర..

**- భారీగా తరలి వచ్చిన అక్కమ్మ అమ్మవారి భక్తులు**
**- భక్తులకు అన్నదానం నిర్వహించిన పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి**

**అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో**

ప్రతియేటా ఉగాది పర్వదినం మరుసటి రోజు శ్రీ అక్కమ్మ వారి జాతర జరగడం ఆనాటి కాలం నుంచి ఆనవాయితీ. ఇందులో భాగంగా కళ్యాణదుర్గం పట్టణ సమీపంలో వెలసిన కొలిచే కొంగు బంగారంగా శ్రీ అక్కమ్మ వారి జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుండే భక్తులు భక్తి శ్రద్ధలతో పానక కడువలతో ఊరేగింపుగా వచ్చి మొక్కులు తీర్చు కున్నారు. ఉపవాస దీక్షలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

**అన్నదాన సుఖీభవ..** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అత్యంత భక్తి శ్రద్దలతో పూజించే అమ్మవారు ఏడుగురు అక్క దేవతలు శ్రీ అక్కమ్మ అమ్మ వార్లుకొలువై ఉన్న దేవాలయంలో గురువారం శ్రీ అక్కమ్మ అమ్మవారి తిరు ణాల్లో నియోజకవర్గం నుంచే కాకుండా కర్ణాటక నుంచి వచ్చిన దాదాపు 30వేల మందికిపైగా భక్తులకు అన్నదానం చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఎంతో భక్తి శ్రద్ద లతో జరుపుకునే అక్కమ్మ అమ్మవారి జాతరలో మూడు సంవత్సరాల నుంచి అన్నదానం చేస్తున్నానని అ న్నారు. ప్రతి ఏటా అన్నదానం నిర్వహించాలని మా కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నామన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు అన్నదానం నిర్వంచారు. వచ్చిన భక్తులు అన్నదాన సుఖీభవ అని దీవించారు.



అక్కమ్మగార్ల మూరవిరాట్



జికె కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**పోలీసుల గట్టి బందోబస్తు ఏర్పాటు :** శ్రీ అక్కమ్మ అమ్మవారి జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో సీఐలు తేజోమూర్తి, శ్రీనివాసులు పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భగత్ సింగ్ అడుగు జాడల్లో నడవాలి

- ఎమ్మెల్సీ మంగమ్మ



భగత్ సింగ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పెనుకొండ, మార్చి 23 ప్రభాతవార్త

భగత్‌సింగ్ అడుగు జాడల్లో యువత నడవాలని ఎమ్మెల్సీ మంగమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని మిట్టాంజినేయస్వామి దేవాలయంలోని కళ్యాణదుర్గం మండలంలో మిట్టాంజినేయస్వామి టెంపుల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యురాలు మంగమ్మ, డియస్పి హుస్సేన్ పీరాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావవంతమైన విప్లవకారుడు భగత్‌సింగ్ అన్నారు. భగత్ సింగ్ అడుగు జాడల్లో నేటి యువత దేశం కోసం మ ఉండదుగు వేయాలన్నారు. డియస్పీ మాట్లాడుతూ.. 25 ఏళ్ల వయస్సులోనే ఉరిశిక్ష పడుతుందని తెలిసినా భగత్‌సింగ్ చేసిన సాహసం అసామాన్యమన్నారు. ఇప్పటి యువత, రాజకీయ నాయకులు భగత్ సింగ్‌ని ఆదర్శంగా తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేస్, రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్‌బాషా, బొక్కంపల్లి రామకృష్ణ, సాపిఐ హరి, ప్రగతి శ్రీనివాసులు, వైఎస్ఆర్‌సిపి పట్టణ కన్వీనర్ నరసింహులు, మునిమడుగు శ్రీనివాసులు, కౌన్సిలర్లు బాబు శ్రీరాములు, కిష్టప్ప, సెంట్రల్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత, సుధాకర్‌గుప్తా, రవూఫ్, శ్రీకృష్ణ దేవరాయ క్రికెట్ అసోషియేషన్ పెనుకొండ, మిట్టాంజినేయస్వామి టెంపుల్ డెవలప్‌మెంట్ అసోషియేషన్ సభ్యులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ

పెనుకొండ, మార్చి 23 ప్రభాతవార్త



యువగళం పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దామని తెలిజేశారు. రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సవితమ్మ అన్నారు. పట్టణంలో సవితమ్మ కార్యాలయంలో రొద్దం, సోమందేపల్లి, పరిగి, గోరంట్ల, పెనుకొండ మండలాల నాయకులు, కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేది మధ్యాహ్నం యువగళం పాదయాత్ర మన నియోజకవర్గంలోని గోరంట్ల మండలంలోని గౌనివారిపల్లి గ్రామం వద్ద ప్రవేశిస్తుందన్నారు. గ్రామాల్లో టిడిపి నాయకులను, కార్యకర్తలను, మహిళలను ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలన్నారు. పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పాదయాత్రలో నారా లోకేష్‌బాబుతో కలిసి నడవాలన్నారు. అనంతరం యువగళం పాదయాత్ర పోస్టర్ల విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సునీతశంకర్‌లాల్‌నాయక్ ఆధ్వర్యంలో

## ఈశ్వరుని విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు

-30న ఎద్దుల బండ్ల పోటీలు

గోరంట్ల, మార్చి 23 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండలంలోని కరావల పల్లి తాండా ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహిస్తున్న శ్రీరామ నవమి వేడుకలు సందర్భంగా దాదాపు 60 లక్షల రూపాయలతో పారిశ్రామికవేత్త కరావులపల్లి తాండావాసి సునీత శంకర్‌లాల్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈశ్వరుని విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు లాయర్ తిప్పేనాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరావులపల్లి గంపల వెంకటరమణారెడ్డి, జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్‌లు మాట్లాడుతూ గతంలో ప్రకటించిన మూడు బహుమతులు రైతుల అభ్యర్థన మేరకు సవరిస్తూ ఐదు బహుమతులుగా ప్రకటిస్తున్నామన్నారు. ఈ నెల 28 నుండి 30వతేదీ వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, ఎద్దులబండ్ల పోటీలు, జిల్లాలోని ఎస్‌టి ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎద్దుల బండ్ల పోటీల్లో రైతుల అభ్యర్థన మేరకు ఐదు బహుమతులుకు పెంచడం జరిగిందన్నారు. ఎద్దుల బండ్ల పోటీల్లో పాల్గొనదలచిన బండ్ల రైతులు లాయర్ తిప్పేనాయక్ సెల్ 9440848975కు సంప్రదించి 500 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకుని రశీదు పొందాలన్నారు. మూడు రోజుల పాటు పెద్దఎత్తున జరిగే విగ్రహప్రతిష్ఠ మహోత్సవం ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ప్రజలు, భక్తులు పెద్దఎత్తున హాజరై దేవుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ఎం.పి.లు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిలను, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని వారు తెలియచేశారు. ఈ సమావేశంలో ఎంపిటిసి నాగేనాయక్, పెడబల్లి శ్రీనివాస్‌నాయక్, జగదీష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

మడకశిర మార్చి 23 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ

యువగళం పాదయాత్ర ఈనెల 26వ తేదీన గోరంట్ల మండలంలో ప్రవేశిస్తున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ మడకశిర నియోజకవర్గంలోని మడకశిర, రోళ్ల, గుడిబండ, అమరాపురం, అగళిలోని తేదేపా నాయకులు, కార్యకర్తలతో స్థానిక తేదేపా కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించి యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. యువగళం పాదయాత్రలో మడకశిర నియోజకవర్గం తరపున అధిక సంఖ్యలో తేదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు ఎల్లోటి ఆదినారాయణ, అశ్వత్థామప్ప, రాష్ట్ర వక్కలిగ కన్వీనర్ పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవిభూషణ్, ప్రకాష్, రాజగోపాల్, అగళి ఎంపిటీసి నాగోజి, మాజీ మండల కన్వీనర్ రావమాంజినేయులు, క్రిష్టప్ప, ఈశ్వరప్ప, రమేష్, జైరామప్ప, మారేగౌడు, ఈశ్వర్‌సాగర్ మరియు మండల పట్టణ నాయకులు సర్పంచ్‌లు, మాజీ వార్డు మెంబర్లు, అనుబంధకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 25న షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాట

గుడిబండ, మార్చి 23 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని మందలపల్లి గ్రామ పంచాయితీకి సంబంధించిన ఆరు షాపింగ్ కాంప్లెక్స్ రూములను ఈ నెల 25వ తేదిన శనివారం ఉదయం 10 గంటలకు, ఈఓఆర్డి నాగరాజునాయక్ తెలిపారు. సర్పంచు అశ్వత్, పంచాయితీ కార్యదర్శి అమరేష్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు గ్రామ పంచాయితీకి ఎటువంటి బకాయిలు ఉండరాదని, అలాగే 30 వేల రూపాయలు ధరావత్తు చెల్లించి ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని, గ్రామ పంచాయితీ నిబంధనలకు లోబడి వేలం పాట నిర్వహించబడుతుందని తెలిపారు.

## డ్రోన్ సర్వే ప్రారంభం



డ్రోన్ సర్వేను పరిశీలిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, మార్చి 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైఎస్ఆర్ జగనన్న, శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా రీ సర్వే చేయడం కోసం హిందూపురం పట్టణ పరిధిలో డ్రోన్ సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, పట్టణ ప్రణాళిక అధికారి రెహమాన్, 1వవార్డు మెంబర్ మల్లికార్జున, సర్వే సిబ్బంది పాల్గొన్నారు

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఒ

గోరంట్ల, మార్చి 23 ప్రభాతవార్త



చెత్త కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని మల్లాపల్లి సచివాలయంతో పాటు చెత్తసేకరణ కేంద్రాన్ని గురువారం ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయాల్లో ప్రజలకు అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలని ఆయన తెలియచేశారు.

## ప్రశాంతంగా ఉపవాసప్రార్థనలు జరుపుకోవాలి

గోరంట్ల, మార్చి 23 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

జిల్లా ఎస్‌పి, పెనుకొండ డివిజన్ డిఎస్‌పి హుస్సేన్ పీర ఆదేశాల మేరకు రంజాన్ నెల సందర్భంగా గోరంట్ల మండలంలోని ముస్లిం పెద్దలు, జామియా మసీదు కమిటీ సభ్యులు, అన్ని మసీదుల యొక్క ముతవల్లీలు, ముస్లిం వాలంటీర్ ఆర్గనైజేషన్ సభ్యులతో గోరంట్ల పోలీసుస్టేషన్‌లో గురువారం సిఐ సుబ్బరాయుడు పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ నెలలో ఉపవాస ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. మసీదుల్లో రాత్రి ప్రార్థన సమయాల్లో ఇతరులకు ఇబ్బంది కలగకుండా సౌండ్ పెట్టుకోవాలని, ప్రార్థనలు మసీదుల్లోనే చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్లలోని అన్ని మసీదులకు సంబంధించిన ముతవల్లీలు, మాజీ ముతవల్లీలు పాల్గొన్నారు.

## అనూరాధకు శుభాకాంక్షలు

మడకశిర మార్చి 23 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ

ఎమ్మెల్యే కోటా ఎన్నికల్లో తేదేపా అభ్యర్థి పంచుమర్తి అనూరాధ విజయం సాధించినందుకు మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోను తేదేపా విజయదుందుభి మ్రోగించిందని ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎన్నికల్లోను తేదేపా అభ్యర్థి విజయం సాధిచండంతో తేదేపాలో ఉత్సాహం రెట్టింపైందని మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇక మున్ముందు జరిగే ఏ ఎన్నికలలో నైనా తేదేపా విజయాలు ఖాయమని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారాలోకేష్, తేదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడుల దీక్ష పట్టుదల వల్లే ఈ విజయం దక్కిందని ఆయన అన్నారు. వీరి నాయకత్వం వర్ధిల్లాల్లని జై తెలుగుదేశం జై జై చంద్రబాబు అని ఆయన అన్నారు.

## జోతుల ఉత్సవాన్ని జయప్రదం చేయండి

- ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య

సోమందేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త



చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ధర్మకర్త డిసి ఈశ్వరయ్య దంపతులు

తొగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవం కొంగు బంగారమై విరాజిల్లు శ్రీ చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహోత్సవాన్ని భక్తాదులు వీక్షించి జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పాత ఊరులో వెలిసిన పురాత శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో జోతుల ఉత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేపట్టి పూజలు నిర్వహించారు. ప్రతియేటా ఆనవాయితీగా ఉగాది పర్వదినాన జోతులమహోత్సవం నిర్వహించడం జరుగుతోందని జిల్లా నలుమూలల నుండే కాకుండా తెలంగాణ, ఆంధ్ర కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని తెలిపారు. ఆలయ కమిటీ వారు శుక్రవారం తెల్లవారు జాము 2 గంటల నుంచి ప్రారంభమయ్యే జ్యోతుల ఉత్సవానికి అన్ని విధాలా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నదానానికి విరాళం

లేపాక్షి, మార్చి 23 ప్రభాతవార్త



అన్నదానానికి విరాళం అందచేస్తున్న దృశ్యం

పర్యాటక కేంద్రం లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయం అన్నదాన సత్రానికి శోభకృత్ తెలుగు నామ నూతన సంవత్సరం సందర్భంగా గంగమ్మ, ఆదిమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారులు నరసింహులు, స్థానిక సర్పంచు ఆదినారాయణ 20 వేల 222 రూపాయల విరాళాన్ని బుధవారం రాత్రి అన్నదాన కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు సర్పంచు సోదరులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జెడిఎస్ నాయకులు

పావగడ, మార్చి 23 ప్రభాతవార్త

పావగడ నియోజకవర్గం కెటి హళ్లి గ్రామానికి చెందిన జెడిఎస్ నాయకులు మల్లికార్జున, బోరనాయక, నారాయణప్ప, దేవెలకెరె తిప్పేస్వామి, మాదనాయక, కరియణ్ణ, ప్రేమకుమార్, తదితరులు స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణప్ప సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీజడ్పి మెంబర్, కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆకాంక్షి హెచ్.వి. వెంకటేష్, పార్టీ నాయకులు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న జెడిఎస్ నాయకులు

## అప్కాస్‌తో మున్సిపల్ కార్మికులకు తప్పని తిప్పలు

-నాలుగు నెలలుగా జీతాల్లేవ్..

- తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తిరూరల్, మార్చి 23, ప్రభాతవార్త



పాత్రికేయులతో మాట్లాడుతున్న సామకోటి ఆదినారాయణ

అప్కాస్ విదానంతో మున్సిపల్ కార్మికులు తిప్పలు తప్పడం లేదని, ప్రభుత్వం జీతాలు చెల్లించడంలో అలసత్వం వహిస్తూ మున్సిపల్, పంచాయతీ కార్మికుల జీవితాలను దుర్భరం చేస్తోందని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ధ్వజమెత్తారు. గురువారం ఆయప పాత్రికేయులతో మాట్లాడుతూ, ముఖ్యంగా శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మున్సిపల్ కార్మికులకు గత మూడు,నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో భగవాన్ సత్యసాయి బాబా నడయాడిన ప్రదేశంలో భక్తులకు అసౌకర్యంగా ఉండడం, ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో పారిశుద్యం లోపించిందని ఆదేవన వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా పని చేసిన మున్సిపల్ కార్మికులుగత నాలుగు నెలలుగాజీతాల్లేకపోవడంతో అప్పులుచేసి మరీ జీవనం సాగిస్తున్నారని, అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మొత్తం 130 మందికిపైగా పంచాయతీ పారిశుద్య కార్మికులకు జీతాలు అందకపోవడం మూలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పిఎఫ్,ఇఎస్ఐలను సకాలంలో చెల్లించడం లేదని, ప్రభుత్వం పిఎఫ్, ఇఎస్ఐలను కట్ చేస్తున్నా సకాలంలో వారి ఖాతాల్లోకి వేయడం లేదన్నారు. 60 యేళ్ళు దాటితే రిటైర్మెంట్ పేరిట ఎటువంటి బెన్ఫిట్స్ ఇవ్వకుండానే తొలగిస్తున్నారని పారిశుద్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం వారిని గుర్తించి సకాలంలో వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేను పత్రికా ముఖంగా కోరుతున్నానన్నారు.

## నేడు వినాయక ఉత్సవ సమితి సమావేశం

రాయదుర్గం, మార్చి 23 ప్రభాతవార్త



గౌని ప్రతాప్‌రెడ్డి

పట్టంలోని వివిధ ప్రాంతాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపాల కమిటి సభ్యులు అనుబంధ సభ్యులు నేడు రాయదుర్గంపట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నందు శుక్రవారం నిర్వహించు వినాయక మండపాల కమిటిల విస్తృత సమావేశానికి హాజరు కావాలని వినాయక ఉత్సవ సమితి అధ్యక్షుడు గౌని ప్రతాప్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గంలో వినాయక ఉత్సవ సమితి ఏర్పడి మూడో సంవత్సరంలో అడుగుపెడుతున్నదని తెలుపుటకు సంతోషిస్తున్నామన్నారు. ఈసారి వచ్చే వినియాక చవితికి రాయదుర్గంలో హిందూ మహాగణపతి ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలని అందుకోసం అన్ని రకాల సన్నద్ధత చేయాలని, ఇప్పటి నుండే రాయదుర్గం వినాయక ఉత్సవ సమితి అధ్వర్యంలో ప్రయత్నాలు మొదలు పెట్టడం జరుగుతోందన్నారు. కావునా రాయదుర్గంలోని వివిధ ప్రాంతాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే కమిటి సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం, మార్చి 23 ప్రభాతవార్త





ఎమ్మెల్సీ కోటాలో ఖాళీ అయిన ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు హక్కును ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి వినియోగించుకున్నారు.

## ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం, మార్చి 23 ప్రభాతవార్త



ముస్లీంలకు పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమవుతున్న శుభ సందర్భంగా రాయదుర్గం నియోకవర్గంలోని కణేకల్లు, బొమ్మనహాల్, డి హీరేహాళ్, గుమ్మగట్ట మండలాల్లోని సోదర సోదరీ మణులకు రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. కఠినమైన ఉపావాస దీక్ష ఆచరిస్తూ, దైవ చింతనలతో గడిపే ఈ రంజాన్ మాసంలో ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దాన ధర్మాల ద్వారా ఖర్చు చేస్తారని అన్నారు. చెడు భావాల్ని, అధర్మాన్ని ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హిత్యాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఆయన అన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లింలందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనురాధ గెలుపుపై హర్షం

అగళి, మార్చి 23 ప్రభాతవార్త

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేసిన పంచుమర్తి అనురాధ అనూహ్యంగా 23 ఓ ట్లతో గెలుపొందడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేయడంతోపాటు సంబరాలు చేసుకున్నారు.

గత వారం రోజుల క్రితం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు ఎమ్మెల్సీలను తెలుగుదేశం కైవసం చేసుకోవడం, ఈ రోజు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కోట అనురాధ విజయం సాధించడంపై మండలంలోని టిడిపి నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి రాజన్న, కరియన్న, కన్వీనర్ కుమారస్వామి,రంగనాథ్, మాజీ ఎంపిపి బసవరాజు, నరసింహయ్య, సర్పంచు లింగరాజు, కోడిపల్లి సర్పంచు నరసింహమూర్తి, మాజీ ఎంపిటిసి మల్లిక, బూతరాజు, హనుమపల్లి రఘు, మాజీ సర్పంచు శివకుమార్, జయరామ్, విక్కీ, గురునాథ్, నరసింహమూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో జెండా ఎగురవేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

## 23 మంది జూదరులు అరెస్టు

- ప్రత్యేకంగా జూదంపై దాడులు చేస్తున్న ఎస్ఐ

అగళి, మార్చి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని దొక్కలపల్లి పొలిమేర్లలో జూదం ఆడుతున్న హెడ్‌బురుసు, పేకాట ఆడుతున్న 14 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు. ఎస్ఐతోపాటు సిబ్బంది 14 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. జూదరుల నుంచి 45,000 రూపాయలు పైబడి నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా హెచ్‌డి హళ్లి పొలిమేర్లలో జూదం ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి నుంచి 10,200 రూఆయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపరు. ఎస్ఐ లావణ్య మండలంలో జూదరులపై ప్రత్యేకంగా దాడులు నిర్వహిస్తోంది.

మండల వ్యాప్తంగా అక్కడక్కడ జూదం ఆడుతున్నట్లు ఎస్ఐకు సమాచారం అందడంతో ఎస్ఐ ప్రత్యేకంగా దాడులు చేస్తున్నారు. పేకాట, ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యం, మత్తు పదార్థాల లాంటివి ఎవరైనా వాడినా, అమ్మినా అలాంటి సమాచారం, తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారు తెలిపారు. జూదం వల్ల సంపాదించిన డబ్బును పోగొట్టుకుని ఇళ్లను గుల్ల చేసుకుంటున్నారని అలాంటి వాటికి ఆస్కారం లేకుండా జూద గృహాలపై జూదం జరుగుతున్న ప్రదేశాలపై దాడులు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు.

## నేడు వీరభద్రస్వామి దేవాలయం హుండీ లెక్కింపు

లేపాక్షి, మార్చి 23 ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో వెలసిన శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపును శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీ లెక్కింపు గ్రామపెద్దల సమక్షంలో జరుగుతుందని ఆయన తెలియచేశారు.

## ఘనంగా గ్రామదేవతలకు బోణాలు



బోణాలు తీసుకువెళుతున్న గ్రామస్తులు, పోట్లమర్రిలో నల్లలమ్మ దేవత

బత్తలపల్లి, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలలో ఉగాధి పండుగ మరుసటి రోజైన గురువారం గ్రామదేవతలకు జంతుబలులు గావించారు. ఉగాధి పండుగ మరుసటి దినం గ్రామదేవతలకు జంతుబలులు గావించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో జంతుబలులు గావించిన ప్రజలు ఈ యేడు మంచిపంటలు పండి అందరూ సంతోషంగా జీవించాలని ఆయా దేవతలకు మొక్కుకున్నారు.

**గ్రామదేవతలకు బోణాలు:** మండలంలోని పోట్లమర్రి వెంకటగారిపల్లి గ్రామాలలో సత్యమ్మ, నల్లలమ్మ దేవతలకు బోణాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం జంతుబలులు గావించారు.

## కారుబోల్తా ఒకరి మృతి ఇద్దరికి గాయాలు

కనగానపల్లి, మార్చి 23 ప్రభాతవార్త



ప్రమాదం గురైన కారు,మృతి చెందిన రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ అక్తర్ హుస్సేన్

మండల పరిధిలోని దాదులూరు ఎన్‌హెచ్ 44 బెంగుళూరు నుంచి అనంతపురం వైపు వెళ్తున్న కారు గురువారం సాయంత్రం అదుపు తప్పి రోడ్డు సైడ్‌కు బోల్తా పడటంతో ఒకరి మృతి చెందగా ఇద్దరకి గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం నగరంకు చెందిన మృతుడు అక్తర్ హుస్సేన్ 70 సంవత్సరాలు బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంధువులను పరామర్శించి తిరుగు ప్రయాణంలో మృతుని బంధువులు అబ్దుల్ ముజాఫర్, మొహతాజ్ బేగం ప్రయాణిస్తున్న కారు దాదులూరు గ్రామం వద్దకు రాగానే కారు అదుపు తప్పి బోల్తా పడడంతో రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ అక్తర్ హుస్సేన్(70) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ హనుమంతరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ట

తాడిమర్రి, మార్చి 23 ప్రభాతవార్త



నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తున్న దృశ్యం

తాడిమర్రిలోని శ్రీ లక్ష్మితారక చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట వైభవంగా జరిగింది. పౌరోహితులు జయ రామయ్య, సంతోష్ శర్మలు ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి గోవింద నామ స్మరణ మధ్య శాస్త్రోక్తంగా ధ్వజ స్తంభం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షులు డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు గ్రామ ప్రజల సమక్షంలో ధ్వజస్తంబ కార్యక్రమం జరిగింది. భక్తులు ధ్వజస్తంభానికి ఫలపుష్పాలు, టెంకాయలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపలు గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బత్తలపల్లి, మార్చి 23 ప్రభాతవార్త

బత్తలపల్లికి వెళ్లిన చికెన్ తీసుకువస్తానంటూ వచ్చిన వ్యక్తి చికెన్ తీసుకుని తిరిగి వెళ్తూ ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేస్తుండగానే మృతిచెందాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన గురువారం మల్లెపూల చంద్రయ్య(51) బత్తలపల్లికి వెళ్లి చికెన్ తీసుకు వస్తానంటూ ద్విచక్రవాహనంలో వచ్చి చికెన్ తీసుకుని ఇంటికి వెళుతుండగా గ్రామసమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో కిందపడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చంద్రయ్యను స్థానికులు వెంటనే బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు బత్తలపల్లిలో హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు వున్నారు.

## హత్యకేసులో ముద్దాయిలకు శిక్ష ఖరారు

పుట్టపర్తి, మార్చి 23, ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంకు చెందిన రంగనాయకులు కుమార్తె రేణుకను అదనపు కట్నం కోసం ఆమె భర్త, అత్త హత్య చేసిన సంఘటనలో అనంతపురం నాలుగవ ఎడిజె కోర్టు జడ్జి శోభారాణి గురువారం 10 సంవత్సరాల శిక్ష ఖరారు చేస్తూ తీర్పు వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్‌పి కార్యాలయం నుండి ఈ మేరకు ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, ధర్మవరం పట్టణానికి చెందిన రంగనాయకులు కుమార్తె రేణుకను అమె భర్త ఎ1 ముద్దాయి రామంజినేయులు, ఎ2 ముద్దాయి వసుంధరలు 2014లో అదనపు కట్నం కోసం హత్య చేశారన్న ఆరోపణలపై క్రైం నెంబర్ 498(ఎ), 304(బి)గా కేసులు నమోదు చేసి అప్పటి ధర్మవరం ఎఎస్‌పి అభిషేక మహంతి దర్యాప్తు చేపట్టారు. ఇందులో నిజానిజాలను విచారిస్తూ నేడు అనంతపురం కోర్టులో జడ్జి శోభారాణి తుది తీర్పు వెల్లడించారు. ఈ కేసులో నిందితులు అపరాధులుగా నిర్ధారణ కావడంతో 10 సంవత్సరాలు జైలు శిక్ష, ఒకొక్కరికి రూ.2 వేలు జరిమాన విధిస్తూ శిక్షను ఖరారుచేస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలియజేశారు. ఈ కేసులో సాక్ష్యాధారాలను నిరూపించడంలో ఎఎస్‌పి అభిషేక్ మహంతి, ఎపిపి సుజన, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ హరూన్‌బాషా, కానిస్టేబుల్ ఆదినారాయణలను జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ప్రత్యేకంగా అభినందించారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా తప్పించుకోలేరని, జిల్లా పోలీస్ యంత్రాంగం ఎక్కడా కూడా రాజీపడకుండా పటిష్టంగా పని చేస్తోందని, తప్పు చేసే ఎంతటివారినైనా సాక్ష్యాధారాలతో నిరూపించి శిక్షపడేలా చూస్తామని స్పష్టం చేశారు.

## అనూరాధ గెలుపు సంచలనం

పుట్టపర్తిటౌన్,మార్చి 23, ప్రభాతవార్త

ఎమ్మెల్యేల కోటా క్రింద అనూరాధ గెలుపుసంచలనమేనని టిడిపి నాయకులు పేర్కొన్నారు. గురువారం అనూరాధ గెలుపు ఫలితం వెలువడగానే టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తగినంత ఎమ్మెల్యేల బలం లేకపోయినప్పటికీ తమ అధినేత చంద్రబాబు వ్యూహం ఫలించిందన్నారు. ఈ ఫలితాన్ని బట్టి వైసిపిలో ముసలం బయటపడిందని వారు అభివర్ణించారు. వైసిపి ఎమ్మెల్యేలు ఓటు వేయకుంటే ఈ గెలుపు సాధ్యం కాదన్నారు. దీనిని బట్టి సిఎం జగన్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలే నమ్మలేని స్థితికి చేరుకున్నారని అర్థమౌతుందన్నారు. ఏదిఏమైనా అనూరాధ గెలుపుతో టిడిపిశ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్పచౌదరి, నాయకులు కోనంకి గంగాధర్, దారపనేని చంద్రశేఖర్, బేకరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తచెరువులో...

మండల కేంద్రమైన కొత్తచెరువులో ఎమ్మెల్యేల కోటా క్రింద అనూరాధ గెలుపు పట్ల తెదేపా పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా పెల్చి తెదేపా గెలుపు పట్ల హర్షం వెలిబుచ్చారు. అనూరాధ గెలుపుతో టిడిపి శ్రేణుల్లో నూతనోత్సాహం కదం తొక్కుతోంది.

# ఎపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే

## - ర్యాలీ..మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం


జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం


జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో

.ఇండియన్ జర్నలిస్టు యూనియన్ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్‌రాష్ట్ర నాయకులు ఆదేశాలతో గురువారం సేవ్ జర్నలిజం డే (మార్చి 23) కార్యక్రమాన్ని అనంతపురంనగరంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియుడబ్ల్యూజే) జిల్లా కన్వీనర్ పయ్యావుల ప్రవీణ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా ప్రెస్ క్లబ్ నుంచి టవర్‌క్లాక్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. తర్వాత స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్ఓ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కో-కన్వీనర్ ఆయుబ్, మంజునాథ్, నాయకులు కెపి కుమార్ (రాయలసీమ ప్రత్యేక ప్రతినిధి, శ్రీచక్ర), చౌడప్ప(ఎడిటర్, ప్రజాతేజం), మహహ్మద్ రసూల్ (అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా), సభ్యులు చలపతి(ఎడిటర్, నమస్తే అమరావతి), సీనియర్ పాత్రికేయులు భోగేశ్వర్‌రెడ్డి(బ్యూరో ఇన్‌చార్ , వార్త), బాలకృష్ణ ముదిరాజ్ (ఎడిషన్ ఇన్‌చార్జ్, వార్త), లోకరాజ్ (ఎడిషన్ ఇన్‌చార్జ్, ఆంధ్రప్రభ), వార్త రిపోర్టర్ బి.మల్లేష్, సబ్ ఎడిటర్ చల్లా నవీన్‌కుమార్ నాయుడు, మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గెలుపుపట్ల సంబరాలు


మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

అమడగూరు, మార్చి 23 ప్రభాతవార్త

ఎమ్మెల్యే కోటా ఎం ఎల్‌సి ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచిన పెంచుమర్తి అనురాధ గెలుపు పట్ల మండల టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపి గురువారం సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్ర మం లో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా నమ్మలేని స్థితిలో ఇంకా సిఎం సీటులో కూర్చున్నా వంటే సిగ్గుచేటన్నారు. తెలుగుదేశంపార్టీకి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. అలాగే జరగబోవు సార్వత్రిక ఎన్ని కల్లో కూడా తెలుగుదేశంపార్టీ భారీ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. శుక్రవారం జరిగే నారా లోకేష్ పాదయాత్రకు పుట్టపర్తి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోపాల్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ రైతుసంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు నా యుడు, ప్రధాన కార్యదర్శి రమ ణ, పుట్టపర్తి యువప్రధాన కార్యదర్శి రామాంజులు, ఐటిడిపి నియోజకవర్గం ఉపాధ్యక్షులు చంద్రశేఖ ర్, పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, టిఎన్‌టి యుసి మూర్తి, కార్యదర్శి మీసం ఆంజి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శంకర్‌నాయుడు, రమేష్‌నాయుడు, రాజారెడ్డి, రమణారెడ్డి, తుమ్మిలరెడ్డి కుమార్‌రెడ్డి, సుధాక ర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రమోహన్, నంజప్ప, కృష్ణప్ప, డాక్టర్ శీన, రహీం, తుల్లా, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చం ద్రశేఖర్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌కు కౌంట్ డౌన్ మొదలైంది

## - సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా నమ్మడం లేదు - పంచమర్తి అనురాధ విజయవంతో తెలుగు తమ్ముళ్లు సంబరాలు


సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త

సీఎం జగన్ పతనం ఎమ్మెల్సీ ఎన్నికలతోనే ప్రారంభమైందని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటిరమణ, నారాయణస్వామి యాదవ్‌లు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా కార్యాలయంలో టిడిపి నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంపై వారు హర్షం వ్యక్తం చేశారు. వైసీపీకి ఓటమి పరంపర టిడిపికి విజయాల జోరు కొనసాగుతోందని, కార్యకర్తలు, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా ఎన్ని క్యాంపు రాజకీయాలు చేసినా పంచమర్తి అనురాధ గెలవడం ఒక చారిత్రాత్మక విజయమని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ, నగర అధ్యక్షులు మారుతి కుమార్ గౌడ్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, బంగి నాగ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా రాయలచెరువులో రాతిదూలం పోటీలు


రాతిదూలం పోటీలను ప్రారంభిస్తున్న మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి

యాడికి, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన రాతిదూలం పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగాయి. ఇందులో నంద్యాల జిల్లా రంగాపురం రామకృష్ణారెడ్డి, పిఆర్‌పల్లి శ్రీరాములుయాదవ్, పిఆర్‌పల్లి నాగయ్య, పిఆర్‌పల్లి మహేష్, అనంతపురం జిల్లా నాగసముద్రం జయరామిరెడ్డి, కృష్ణాపురం నాగేశ్వర్‌రెడ్డి, యాడికి మండలం కుందనకోట చెన్నప్పలకు చెందిన 7 జతల వృషభాలు పోటీపడ్డాయి. ఇందులో ప్రథమ బహుమతి 80 వేల రూపాయలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ద్వితీయ బహుమతి 50 వేల రూపాయలను శ్రీధర్‌రెడ్డి, తృతీయ బహుమతి 30 వేలు బ్రహ్మానందరెడ్డి, నాల్గవ బహుమతి 20 వేలు లోకేష్‌గౌడ్, ఉపేంద్రగౌడ్, ఐదవ బహుమతి 10 వేల రూపాయలను టీచర్ మనో హర్ సహాయ సహకా రాలతో అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకట రామిరెడ్డి, తలారి నాగేష్, మో టుపల్లి రవికాంత్, రషీద్, కెఎల్ఎన్ గౌడ్, ధర్మకర్త శివ, అర్చకులు కిట్టుస్వామి, శివ య్య, రజక వెంకట రాము డు, అమిలినేని శ్రీధర్, రామా నాయుడు, కతి రమేష్, రాజశేఖర్, నారాయ ణరెడ్డి, ఉలవల మధు, రంగా, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్సీగా ఎన్నికైన పంచమర్తి అనురాధ

## - సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు



సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నేతలు

గార్లదిన్నె, మార్చి 23 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికైనటువంటి పంచమర్తి అనురాధ 23 ఓట్లతో గెలుపొం దడం ద్వారా శింగనమల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఆయన అభిమానులు తెలు గుదేశం పార్టీ నాయకులు వివిధ గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున ఆనందోత్సవం జరుపుకుంటూ బాణా సంచాలు కాలుస్తూ వైఎస్ఆర్ సిపి అరాచక పాలనపై తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికలే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, టిఎన్‌టియుసి బాబయ్య, తెలుగు యువత మండల అధ్యక్షులు శ్రీనాథ్‌నాయుడు, హోటల్ గౌను అశోక్, గంగాధర, డాబా జగదీష్, నారపరెడ్డి, పాతకల్లురు రుద్ర కోమల నారాయణరెడ్డి, డిష్, బాషా జగ్గాల నాగార్జున, కల్లుమడి బాబా ఫకృద్దీన్, తెలుగు దేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపొందిన ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు


సంబరాలు చేసుకుంటున్న టిడిపి నేతలు

అనంతపురం అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త

ఎమ్మెల్సీగా విజయం సాధించిన విజయవాడ మాజీ మేయర్, చేనేత ఆడపడుచు, మా తెలుగుదేశం కుటుంబ సభ్యురాలు పంచుమర్తి అనురాధకి హృద యపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ 42 డివిజన్లలో నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు 42వ డివిజన్ అధ్యక్షులు బోయరాము, ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, బూత్ కన్వీనర్లు రామాంజినేయులు, మెడికల్ బాబా, సరిపూటి శ్రీనివాసులు, శీన, కురుబ సంజీవకుమార్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు

## - అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి పల్లె


ఓరువాయి ఎల్లమ్మ మూలవిరాట్ శిలా విగ్రహం ఊరేగింపు


ప్రత్యేక అలంకరణ లో నల్లచెరువు ఎల్లమ్మ స్వామి


ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మాజీమంత్రి పల్లెరఘునాథరెడ్డి

నల్లచెరువు, మార్చి 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఓరువాయి గ్రామ ప్రజలు ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామదేవతలకు ఉత్సవాలు ఆలయ పూజారులు నిర్వహించారు. నల్లచెరువులోని బుధవారం రాత్రి సమయంలో బురుజు గంగమ్మకు గ్రామం లోని మహిళలు పెద్దఎత్తున పాల్గొని సంతోషాలతో పలు నృత్యాలు, వేషధా రనలు, వీధుల గుండా మహి ళలు జ్యోతిబానాలు నిర్వహించారు. అనంతరం ఉదయం ఓరువాయి గ్రామ పంచాయతీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి గ్రామ ప్రజలు ఇంటింటికి జ్యోతి బానాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. చెక్కభజనలు, వేషధార ణలతో కీలుబొమ్మలు, కీలుగుర్రాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు చెక్క భజనలు, కోలాటాలు, ఉట్టిమాను, రాతి దూల పోటీలు నిర్వహించారు. రాతిదూల పోటీలలో గెలుపొందిన కాడెద్దులకు గోరంట్ల హనుమంతరెడ్డికి మొదటి బహుమతి, సదువు రమేషకు రెండవ బహుమతి, శ్రీరాములుకు మూడవ బహుమతి, ఆలయ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మ్రొక్కు బడులు తీర్చుకున్నారు. ఈ కనువిందు చూసేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వరలక్ష్మీ, సిబ్బంది ఏర్పాటు నిర్వహించారు.

# సచివాలయం తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ కొండన్న

యల్లనూరు, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలోని బొప్పేపల్లి గ్రామ సచివాలయాన్ని గురువారం ఎంపిడిఓ కొండన్న ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా హాజరుపట్టికను, రికార్డులను తనిఖీ చేశారు. అక్కడ ఫీల్డ్‌లో వున్న సచివాలయం ఉద్యోగుల వివరాలను పంచాయతీ కార్యదర్శి సుజాతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రతి దరఖా స్తులను పరిశీలించి వెంటనే అప్‌లోడ్ చేయడంతో పాటు సంబంధిత అర్జీదా రునికి సమాచారం అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగ్గాలరవి పుట్టిన రోజు వేడుకలు



కేక్‌ను తినిపిస్తున్న దృశ్యం - కేక్ కట్ చేస్తున్న జగ్గాల రవి

గార్లదిన్నె, మార్చి 23 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు జగ్గాల రవి పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. మొదటగా ఫోటో స్టూడియో బాబా ఆధ్వర్యంలో బాణా సంచాలు కాలుస్తూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ.. రాష్ట్ర రాజకీయాల్లో ఎందరికో ఆదర్శంగా నిలిచి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నటువంటి వ్యక్తిగా జగ్గాలరవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి తేజ నిజాన్ కోకేష్, ప్రకాష్‌ఖాజా షాషు డార్లింగ్, గణేష్, డార్లింగ్ సాయి చాంద్ బాషా జగ్గాల ప్రవీణ్ జగ్గాల రవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌పిటిసి నిధులతో కాలువ నిర్మాణం


కాలువ ఏర్పాటు చేసిన దృశ్యం

నార్పల రూరల్, మార్చి 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంబేద్కర్‌కాలనీలో జెడ్‌పిటిసి నిధులతో కాలువ నిర్మాణం పూర్తయింది. అంబేద్కర్ కాలనీవాసులకు దశాబ్దాల నుండి మురు గు కాలు వలు లేకపోవడంతో ఇబ్బందు లు పడే వారు. మురుగు నీరు చుట్టు పక్కల పారబోస్తుండడంతో దో మలు వ్యాప్తి చెంది చిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతుండడంతో సమస్యను నార్పల సత్యనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి జెడ్‌పి వైస్‌చైర్ పర్సన్ వేదాంతం నాగరత్నమ్మతో మాట్లాడి జెడ్‌పిటిసి నిధులు దాదాపు పది లక్షల రూపాయ లతో కాంట్రాక్టర్ వేదాంతం మోహన్ కాలువ నిర్మాణం పనులు పూర్తి చేశారు. దీంతో అంబేద్కర్‌కాలనీవాసులు సత్యనారాయణరెడ్డితో పాటు జెడ్‌పి వైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

# శ్రీలక్ష్మీకొత్తవేంకటరమణస్వామి కళ్యాణోత్సవం


కొత్తరాయుడుస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలోని కమలపాడు పంచాయతీలోని శ్రీలక్ష్మీకొత్తవేంకట రమణ స్వామి కళ్యాణోత్సవం భక్తుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. కళ్యాణం అనంతరం అర్చకులు, గ్రామ పెద్దలు పల్లకిసేవ నిర్వ హించారు. రవ్వ కుటుంబసభ్యు లకే భక్తులకు తీర్థప్రసాదాలు, అల్పాహారం, భోజనం ఏర్పాటు చేశారు. పెన్నాసిమెంట్స్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం, వైద్యశిబిరం, సంరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కళ్యా ణోత్సవంతో పాటు వివిధ కార్యక్రమాలను గంగవరం చంద్రయ్యశెట్టి, శ్రీధర్, ప్రసాద్, రాజేంద్రల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యాడికి ప్రైవేటు పాఠశాలలు వాగ్దేవి, విజన్ యాజమాన్యం ఆధ్వర్యంలో యాడికి నుండి చింతలరాయపల్లి కొత్తరాయుడుస్వామి ఆలయానికి భక్తులు చేరుకునేలా ఉచిత వాహన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తెలిపారు.

# యల్లనూరులో పెద్దమ్మ, గంగమ్మకు ప్రత్యేకపూజలు


పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహించిన దృశ్యం


గంగమ్మతల్లిని అలంకరించిన దృశ్యం

యల్లనూరు, మార్చి 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయం, చౌడమ్మతల్లి, గంగమ్మతల్లి దేవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పారవేట సందర్భంగా పెద్దఎత్తున భక్తులు ఆయా ఆలయాలకు చేరుకుని అమ్మవారికి పొట్టేళ్లు, మేకలు, కోళ్లను బలి ఇవ్వడంతో పాటు బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో ఆయా ఆలయాలు కిక్కిరిసి పోయాయి. ఆలయాల నిర్వాహకులకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు.

# అంగన్‌వాడి సహాయకుల పోస్టుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

యాడికి, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలోని ఖాళీగా వున్న మూడు అంగన్‌వాడి సహాయకుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తాడిపత్రి సిడిపిఒ సాజిదాబేగం, యాడికి మండల సూపర్‌వైజర్ శంషాద్‌బేగం తెలిపారు. యాడికి మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఒసి, చందన బిసి ఏ, బోయరెడ్డిపల్లి ఒసి అంగన్‌వాడి సహాయకుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. 2022 జూలై 1వతేదీలోగా దరఖాస్తుదా రులకు 21 సంవత్సరాలు నిండి వుండాలని, 35 సంవత్సరాలలోపు వుం డాలని, వివాహితులై స్థానికంగా వున్న వారు అర్హులని తెలిపారు. దరఖా స్తుదారులు ఈ నెల 23వతేదీ నుండి 29వతేదీ సాయంత్రం 5 గంటలలోపు తాడిపత్రి ఐసిడిఎస్ సిడిపిఒ ప్రాజెక్ట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వారు తెలియచేశారు.

# ఆర్ట్స్ కళాశాలలో నేడు, రేపు జాతీయ సెమినార్

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ వారి సౌజన్యంతో ఆజాదిక అమృత్ మహోత్సవాలలో భాగంగా భారతదేశంలో డిజిటల్, విధ్వంసకర సాంకేతికతలు, పోకడలు, సవాళ్లు, అవకాశాలు అన్న అంశంపై రెండు రోజులు జాతీయ సెమినార్ 24, 25 తేదీలలో అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో, వాణి జ్య, నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసిఆర్ దివాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరు అవుతున్నట్లు తెలిపారు.

# అంకిత భావంతో పనిచేయాలి

## లక్ష్య సాధనకు ప్రయత్నించాలి - కష్ట సమయంలో ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

## ప్రభాత వార్త ఇంటర్వ్యూలో ఐఎంఎల్ డిపో మేనేజర్ శరణ్‌కుమార్


కుటుంబ సభ్యులతో డిఎం శరణ్ కుమార్


డిఎం శరణ్ కుమార్

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

ఏ ఉద్యోగి అయినా అంకితభావంతో పనిచేసి మన్ననలు పొందాలని అనంతపురం ఐఎంల్ (ఇండియన్ మేడ్ లిక్కర్) డిపో మేనేజర్ శరణ్‌కుమార్ అన్నారు. మన లక్ష్యం చేరుకుంటే సరే.. లేకుంటే ఎందులో స్థిరపడినా అందులో రాణించేందుకు ప్రయత్నించాలన్నారు. అప్పుడే జీవితం సాఫీగా సాగిపోతుందని పేర్కొన్నారు. ఉద్యోగం.. కుటుంబ బాధ్యతల్లో సంపూర్ణ విజయం సాధించిన ఆయన ప్రభాత వార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

**కుటుంబ నేపథ్యం...**మా స్వస్థలం కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ. అమ్మానాన్నలకు ఎనిమిది మంది సంతానం. అందులో నేను చివరివాడిని. ఒక సోదరుడు మరణించాడు. ముగ్గురు అన్నలు, ముగ్గురు అక్కలు ఉన్నారు. చిన్నవాడు కావడంతో అందరూ ఎంతో అల్లారుముద్దుగా చూసుకునే వారు. అన్నలందరూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినవారే.

**విద్యాభ్యాసం...**విద్యాభ్యాసమంతా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే సాగింది. నంద్యాలలో పాలిటెక్నిక్, డిగ్రీ హైదరాబాద్‌లో ఓపన్ యూనివర్సిటీలో పూర్తి చేశాను. తర్వాత ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చేశాను.

**ఉద్యోగ అరంగేట్రం...**ఇంజినీర్‌గా మంచి హోదాలో స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఆ క్రమంలోనే మొదట ఓ స్టీల్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఐదేళ్లపాటు టెక్నికల్ విభాగంలోనే సూపర్‌వైజర్‌గా పనిచేశాను. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్నపుడు ఎక్సైజ్ శాఖ -ఏపీ బేవరేజస్ కార్పొరేషన్‌లో పోస్టులకు నోటిఫికేషన్ వచ్చింది. పరీక్ష రాసి, ఇంటర్వ్యూలో జాబ్‌కు ఎంపికయ్యాను. 1989లో తొలిపోస్టింగ్ అనంతపురం ఐఎంఎల్ డిపోలో సూపర్‌వైజర్‌గా వచ్చింది. 1992 తర్వాత వరంగల్‌కు బదిలీ అయ్యాను. 1995 నుంచి తిరిగి అనంతపురం వచ్చాను. 2006లో తెలంగా ణకు బదిలీపై వెళ్లాను. ఆ తర్వాత ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా విజయవాడలో పదోన్నతిపై వెళ్లాను. 2021 చివరలో అనంతపురం డిపో మేనేజర్‌గా వచ్చింది. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అక్రమాలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో ముందుకెళ్తున్నా.

**అనంతపురం అంటే అమితమైన ప్రేమ...**నాకు అనంతపురం అంటే సొంత ప్రాంతం అన్న ఫీలింగ్ వస్తుంది. ఇక్కడి వాతావరణం, తోటి ఉద్యోగులు అంతా ఎంతో కలుపుగోలుగా ఉంటారు. అందుకే ఎన్నిసార్లు ఇక్కడికి బదిలీ వచ్చినా సంతోషంగా విధులు నిర్వర్తిస్తా.

**అవార్డులు...**ఏపీ బేవరేజస్ కార్పొరేషన్‌లో పని చేసిన ఇన్నేళ్లలో నాకు మొత్తం మూడు సార్లు ఉత్తమ అవార్డులు వచ్చాయి. మనం చేసే పని నిబద్ధతతో చేయాలి. చాలెంజింగ్ ఉన్నా. ఎంజాయ్ చేస్తున్నట్టుగా విధులు నిర్వర్తించాలి.

**వైవాహిక జీవితం...**నాది పెద్దలు కుదుర్చిన వివాహం. భార్య పేరు విజయలక్ష్మి. మాకు ఇద్దరు సంతానం. పెద్దబ్బాయి సాయిస్వరూప్ ఉద్యోగ రీత్యా అమెరికాలో స్థిరపడ్డాడు. కూతురు మనస్విని హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తోంది. ప్రస్తుతం భార్య, కూతురు హైదరాబాద్‌లో ఉంటున్నారు. నేను ఉద్యోగ రీత్యా అనంతపురంలో ఉంటున్నా.

**మరచిపోలేని ఘటనలు...**నాకు పిల్లలంటే ప్రాణం. కూతురు మనస్విని సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగానికి ఎంపికై పుణేలో శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత అనారోగ్యం బారినపడింది. కిడ్నీలు ఫెయిలయ్యాయని చెప్పడంతో గుండె ఆగినంత పనైంది. చికిత్స చేసినా, డయాలసిస్ చేసినా కిడ్నీ మార్పిడితోనే బతుకుందని వైద్యులు తేల్చి చెప్పారు. బయటి వ్యక్తుల కిడ్నీని అమర్చాలని ఆలోచన చేసినా.. భవిష్యత్తులో ఏవైనా ఇబ్బందులు ఉండొచ్చని చెప్పడంతో.. నా కిడ్నీని పరిశీలించాలని కోరా. వారు వైద్య పరీక్షలు చేసి నిరభ్యంతరంగా ఇవ్వొచ్చని తెలిపారు. వారి సూచన మేరకు నా కిడ్నీల్లో ఒకటి దానం చేసి అమ్మాయిని కాపాడుకున్నా. ఇది నా జీవితంలో మరచి పోలేని ఘటన. ఇప్పుడు మనస్విని తనకాళ్లపై తాను నిలబడి ఉద్యోగం చేస్తుండటం ఎంతో సంతోషాన్నిస్తోంది.

**ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి..**ఎన్ని కష్టాలు ఎదురైనా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి. కష్టమొచ్చిందని కుంగిపోరాదు. దానిని ఎలా అధిగమించాలో ఆలోచించాలి. ప్రతిదానికీ పరిష్కారముంటుంది. ప్రతి ఒక్కరూ జీవిత లక్ష్యం ఏర్పరుచుకోవాలి. దాన్ని సాధించడానికి ప్రయత్నం చేసి విజయం పొందాలి.

# బళ్లారిలో డీఏఆర్ కానిస్టేబుల్ హత్య

## - రెండో భార్య హనుమక్క అనే మహిళపై పోలీసుల అనుమానం


హత్యకు గురైన డీఏఆర్ పోలీసు కానిస్టేబుల్ జాఫర్


రెండో భార్య హనుమక్కతో జాఫర్

బళ్లారి, మార్చి23, ప్రభాతవార్త ; జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుశాఖ (డీఏఆర్) పోలీసుశాఖలో పనిచేస్తున్న బి.జాఫర్‌సాహెబ్ నగరంలోని పోలీసు క్వార్టర్స్‌లో బుధవారం అర్ధరాత్రి హత్యకు గురయ్యాడు. పోలీసు క్వార్టర్స్‌లో ఒంటరిగా నివసిస్తున్న జాఫర్‌ను గుర్తు తెలియని దుండగులు చొరబడి ఇనుప రాడ్లతో తీవ్రంగా కొట్టి గాయపరిచి పరారైనట్లు తెలిసింది. తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే జాఫర్ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే...... హొస్పేట తాలూకా చిన్నాపురకు చెందిన జాఫర్‌సాహెబ్ డీఏఆర్ పోలీసు కానిస్టేబుల్‌గా 2008లో విధుల్లో చేరాడు. అదే గ్రామానికి చెందిన నవీన్‌తాజ్‌తో వివాహం జరిగి ఇద్దరు పిల్లల సంతానం ఉన్నట్లు తెలిసింది. మొదటి భార్యతో విభేదాలు తలెత్తి ఐదారు సంవత్సరాల క్రితమే ఆమెకు దూరంగా ఉన్నాడు. అనంతరం జాఫర్ నర్సుగా ప్రయివేటు ఆస్పత్రిలో పనిచేసే హనుమక్క అనే మహిళను రెండో వివాహం చేసుకోగా, ఒక బిడ్డ సంతానం కూడా ఉంది. హత్య జరిగిన సమయంలో రెండో భార్య హనుమక్క ఇంట్లోనే ఉందా? అనే రీతిలో పోలీసులు విచారణ జరుపుతు న్నారు. జాఫర్ హత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. హనుమక్కను వివాహం చేసుకున్న జాఫర్ మొదటి భార్య నవీన్‌తాజ్ వద్దకు వెళ్తుండడం తెలిసిన హనుమక్క జాఫర్‌ను హత్య చేసి ఉండొచ్చునని పోలీసులు అనుమా నిస్తున్నారు. హనుమక్కను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు తెలిపారు.

# వైసిపి పార్టీకి షాక్ ఇచ్చిన రెబల్స్

## - ఎంఎల్‌సి టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన పంచమర్తి అనురాధ

## - బాణాసంచాతో సంబరాలు జరుపుకుంటున్న మండల టిడిపి శ్రేణులు


బాణాసంచాతో సంబరాలు జరుపుకుంటున్న టిడిపి శ్రేణులు

నల్లచెరువు, మార్చి 23, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే కోటా ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అనురాధ గెలుపొందటం పట్ల నల్లచెరువు బస్టాండ్ కూడలి నందు బాణాసంచా కాల్చి టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో లక్ష్మీపతి నాయుడు, యువనా యకులు గుత్తాప్రసాద్, కరుణాకర్‌నాయుడు, డివి వేణు, మదన్‌కుమార్, దాము, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ 93వ వర్ధంతి ఆచరణ

బళ్లారి, మార్చి23, ప్రభాతవార్త ; ఏఐడీఎస్ఓ బళ్లారి జిల్లాసమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం వీర పోరాటం చేసిన సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ అమరవీరుల దినోత్సవాన్ని నగరంలోని సరళాదేవి డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులతో, ఇతర స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లలో, గ్రామాల్లో ఆచరించారు. ఏఐడీఎస్ఓ జిల్లా అధ్యక్షుడు రవికిరణ్ మాట్లాడుతూ దేశం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల్లో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల త్యాగబలిదానాల గురించి అందరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉన్నదన్నారు. భగత్‌సింగ్‌తో పాటు అనేకమంది విప్లవకారులు దేశానికి స్వాతంత్ర్యం వస్తే చాలదు, శ్రామిక వర్గం ప్రజలు అనగా దేశంలో 90 శాతం గల సోషిత ప్రజల చేతికి అధికారం ఇవ్వాలన్న లక్ష్యం పెట్టుకున్నారని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో ఏఐడీఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షుడు కె.ఈరన్న, సెక్రటేరియట్ సభ్యులు నిహారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
1, Kadipudi Fareed Ahmed (old Name) (Passport No:- J9820889) S/o Kadipudi Noorullah, 13-1-94/2, Kallimatam Street, ward-13, Rayadurg (Post & Taluq), Anantapur Dist, A.P-515865. changing my name From Kadipudi Fareed Ahmed (old Name) to Kaddipudi Fareed Ahmed(New Name). Hence forth, I am being called as Kaddipudi Fareed Ahmed for all name purposes.
(TH ATP)

# మసీదులు, రామాలయాల వద్ద సౌకర్యాలు కల్పించండి
## - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త
రంజాన్ మాసం ప్రారంభం, శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మసీదులు, రామాలయాల వద్ద సౌకరార్యలను కల్పించాలని నగర మేయర్ మహ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం ప్రారంభం, శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మసీదులు, రామాలయాల వద్ద సౌకర్యాల కల్పనపై గురువారం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కమిషనర్ రమణారెడ్డిలతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. రంజాన్‌మాసం ప్రారంభం అయిన నేపథ్యం లోమసీదుల వద్ద పారిశుద్ధ్య మెరుగుతోపాటునీటి సౌకర్యం, లైటింగ్ చేపట్టా లని సూచించారు. అదే విధంగా తెల్లవారు జామున విద్యుత్ కోతలు లేకుండా చూడాలని, ప్రస్తుతం ఇళ్లకు అందిస్తున్న నీటి సరఫరాకు అదనంగా మరో గంటపాటు నగరమంతా నీటి సరఫరా పెంచాలని సూచించారు. అదే విధంగా శ్రీరామనవమి పండుగ రోజున గరంలోని అన్ని శ్రీరామ ఆలయాల వద్ద పారిశుద్ధ్యం మెరుగు పర్చడంతోపాటు లైటి ంగ్ సౌకర్యం పెంచాలని సూచి ంచారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని కింది స్థాయి సిబ్బందిపై వదిలేయకుండా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. సమావేశంలో పలువురు కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నగర మేయర్ వసీం

# యువతకు ఉద్యమ విప్లవ స్ఫూర్తి భగత్ సింగ్
## - ఘనంగా 92వ వర్ధంతిలో సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త
భారతదేశంలోనియువతకు ఉద్యమ స్ఫూర్తి విప్లవ వీరుడు భగత్ సింగ్ అని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. గురువారం భగత్ సింగ్ నగర్‌లోని ఆయన విగ్రహానికి 92వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల ధైర్యానికి బ్రిటీష్ అధికారులకు వణుకు పుట్టిందన్నారు. అరెస్టు చేసిన బ్రిటీష్ సైన్యం ఉరి శిక్ష ఖరారు చేసి క్షమాబిక్ష కోరమంటే మేము యుద్ధ వీరులు పిరికి వాళ్లు కాదని సవాల్ చేసి నిజమైన వీరులని కొనియాడారు. యువత భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ లను మార్గదర్శకంగా తీసుకుని ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోపట్టణ పేదల సంఘం వీర నారప్ప, ఏఐఎస్ ఏ మంజునాథ, జేఏసీ నాయ కులు రేకలకుంట రామాంజినేయులు, రామకృష్ణ, గణేష్ నాయక్, అశోక్‌కుమార్, వెంకటే ష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


భగత్ సింగ్ విగ్రహం వద్ద జోహార్లు తెలియజేస్తున్న దృశ్యం

# పని చేసే నేతలకు వైసీపీలోనే గుర్తింపు
## - గొర్రెలు, మేకల ఫెడరేషన్ చైర్మన్ సత్కార కార్యక్రమంలో వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, మార్చి 23 ప్రభాతవార్త
వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొంత ఆలస్యంగానైనా పార్టీ కోసం పని చేసిన ప్రతినేతకు, ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో గురువారం గొర్రెల, మేకల ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన పసుపుల నరసింహాగౌడ్‌తోపాటు సభ్యులుగా నియమి తులైన ఈశ్వరయ్య, కిష్టప్పలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసిం హయ్య, సీనియర్ నేతలు గౌస్‌బేగ్, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, మారుతినాయుడు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పసుపుల నరసింహాగౌడ్ పార్టీ పటిష్టత కోసం విశేష కృషి చేశారన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి పదవి లభిస్తుంది అనడానికి నరసింహాగౌడ్‌కు గొర్రెల, మేకల ఫెడరేషన్ చైర్మన్ పదవి లభించడమే నిదర్శనమన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నారని, అదే విధంగా సామాజిక న్యాయమే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాలకు పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తు న్నారన్నారు. ప్రతి నాయ కుడు, ప్రతి కార్య కర్తకు న్యాయం చేకూరు తుందని, ఎవరు అధైర్య పడవద్దని వారు ఈ సందర్భ ంగా సూచించారు. కార్య క్రమంలో వైసిపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, సాంస్కృతిక విభాగం జోనల్ చైర్మన్ రిలాక్స్ నాగరాజుతోపాటు పెద్ద ఎత్తున వైసీపీ నేతలు పాల్గొన్నారు.


గొర్రెలు, మేకల ఫెడరేషన్ చైర్మన్‌ను సత్కరిస్తున్న వైసీపీ నేతలు

# జడ్జిల పర్యటనకు ఏర్పాట్లు చేయండి

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త
ఈ నెల 25వ తేది రాయదుర్గానికి వస్తున్న హై కోర్టు జడ్జిల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరామ్ ఆదేశించారు. గురువారం అనంతపురంలోని కెఎస్ ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గుత్తి డివైఈఓ శంకర ప్రసాద్, పలువురు యంఈఓలుతో సమావేశం నిర్వహించారు. పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో రాయదుర్గం నాగలక్ష్మి, కళ్యాణదుర్గం ఎంఈఓ విజయ ఁకుమా రి, హెచ్‌ఎంలు, ఏఎంఓ హరికృష్ణ, అసిస్టెంట్ సెక్టోరియల్స్ రవి, తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.


హెచ్‌ఎంకి సూచనలు ఇస్తున్న డిఇఓ యం.సాయిరామ్

# దేగల కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా టీడీపీ నేతలు

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త
అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి తండ్రి దేగల సంజప్ప గత మూడు రోజుల క్రితం మరణించడంతో గురువారం జిల్లా టీడీపీ నేతలు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు గుమ్మేపల్లి గ్రామానికి వెళ్లి దేగల కుటు ంబ సభ్యులు దేగల లక్ష్మన్న, దేగల నివాసులు, దేగల కృష్ణమూర్తిలను పరామర్శి ంచి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీనరసింహ, దండు విజయ్ కుమార్, నాగముని, దేగల హరీష్, బండమీద పల్లి చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, దేగల కిరణ్, ఎం.ఎరిస్వామి, తరిమెల చిరంజీవి, దాల్ వీరనారాయణ, మట్లగొంది పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


దేగల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జిల్లా టీడీపీ నేతలు

# భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి
## - ఏఐఎస్ఏ నగర ఇన్‌చార్జ్ మంజునాథ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త
భగత్ సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకుని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోషియేషన్ నాయకులు భఘత్‌సింగ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మంజునాథ్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ గర్వించ దగ్గ గొప్ప దేశభక్తుడు అని ధైర్య సాహసాలకు భగత్ సింగ్ నిలువెత్తు నిదర్శనం అని చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, మహేంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న ఏఐఎస్ఏ నగర ఇన్‌చార్జ్ మంజునాథ్, తదితరులు

# అంగన్‌వాడీ ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోండి
## సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త
శింగనమల ఐసిడిఎస్ పరిధిలో అంగన్‌వాడీ ఉద్యోగాల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ ఉమా శంకరమ్మ పేర్కొన్నారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్త, మినీ అంగన్‌వాడీ కార్యకర్త, అ ంగన్‌వాడీ సహాయకురాలు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకునే వారు 10 తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థులు వివాహమై, స్థానికంగా నివాసం ఉండాలన్నారు. 01.07.2022 నాటికి అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోగల ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 21 సంవత్సరాలు నిండిన వారు లేనియెడల 18 సంవత్సరాలు నిండిన వారు కూడా అర్హులన్నారు. అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీ కార్యకర్త, అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టుల కొరకు ఎస్సీ, ఎస్టీ హ్యావిటేషన్‌లో ఉండు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నడింపల్లి మినీ అంగన్‌వాడీ వర్కర్ ఎస్టీ, నల్లపరెడ్డిపల్లి అంగన్ వాడీ హెల్పర్ ఓసి, జంగంరెడ్డిపల్లి హెల్పర్ ఓబీసీ, కల్లుమడి హెల్పర్ ఓసి, బుక్కరాయ సముద్రం హెల్పర్ ఎస్టీ ఖాళీగా ఉన్నాయని అర్హులైన అభ్యర్థులు ఈ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.


ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ

# నేత్ర దానం చేసిన కిష్టప్ప

అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురంజిల్లా రొద్దం మండలం, రాగిమేకలపల్లికి చెందిన సి.కిష్టప్ప(50) హఠాత్తు గా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సాయి ట్రస్టు వారు నేత్రదానానికి ఒప్పించి ఎల్‌వి.ప్రసాద్ ఐ ఆసుపత్రికి చెందిన ఆప్తమాలిక్ అసిస్టెంట్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో అంగీకర పత్రాలలో సంతకం చేపించారు. అనంతరం ఎల్‌వి.ప్రసాద్ ఐ ఆసుపత్రికి చెందిన ఆప్తమాలిక్ అసిస్టెంట్ శ్రీకాంత్ ఆధ్వర యంలో రెండు నేత్రాలను సేకరించారు. నేత్రదానం చేయగోరిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లలో సాయిట్రస్టును సంప్రదిం చాలని 8712345520, 9666756921 కోరారు.


కిష్టప్ప (ఫైల్‌ఫోటో)

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా దృష్టి సారించండి - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త
నగరంలో వేసవి దృష్ట్యా ఎక్కడా సమస్య తలెత్తకుండా దృష్టి సారించాలని నగర మేయర్ మహ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నగరంలోని 39వ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో గురువారం నగరమేయర్ మహ్మద్ వసీం పర్యటించారు. ఈ సందర్భంగా స్థా నికులు తమకు నీటి సరఫరా సరిగా జరగడం లేదని మేయర్ దృష్టికి తీసు కొచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ సమస్యను అధికారులను అడిగి తెలు సుకోగా పాత పైప్‌లైన్ సరిగా లేకపోవడం వల్ల నీటి సమస్య తలెత్తు తోందని మేయర్‌కు వివరించారు. కొత్తగా వేసిన పైప్‌లైన్ ద్వారా వెంటనే నీటి సరఫరా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నగరంలో కూడా ఎక్కడా నీటి సమస్య లేకుండా చూడాలని, ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని కూడా వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. మేయర్ వెంట కార్పోరేటర్ ఇషాక్, వైసీపీ నాయకులు చింతకుంట మధు, ఖాజా, మధు, డీఈలు నరసింహులు, రాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పర్యటిస్తున్న మేయర్ వసీం

# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య ప్రవేశానికి దరఖాస్తు గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త
విద్యాహక్కు చట్టం 2009, 2023-24 విద్యా సంవత్సరం ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేయడానికి సవరణచేసి దరఖాస్తుచేసుకోవడానికి గడువును పొడిగించినట్లు అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాహక్కు చట్టం -2009, ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) అనుసరి ంచి 2023-2024 విద్యా సంవత్సరానికి అన్ని ప్రైవేట్ అన్-ఎయిడెడ్ (ఐబి/ఐసిఎస్ఈ/సిబిఎస్ఈ/స్టేట్ సిలబస్ అమలు చేస్తున్న). పాఠశాలలో 1వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి విడుదల చేసిన షెడ్యూల్‌ను సవరి ంచి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నెల 23వ తేది నుంచి ఏప్రిల్ 4 వరకు సంబంధిత పోర్టల్‌లో విద్యార్థులు నమోదు/దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 13 నుంచి 17 వరకు గ్రామ వార్డు సచివాలయంలో సమాచార ప్రాతిపదికన విద్యార్థి అర్హతపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఏప్రిల్ 18న మొదటి రౌండ్ లాటరీ ఫలితాల ప్రచురణ, విద్యార్థి ప్రవేశం అడ్మిషన్ పాఠశాల యాజమాన్యచే నిర్ధారణ ఏప్రిల్ 19 నుంచి 25వ తేది వరకు, ఏప్రిల్ 29న రెండవ రౌండ్ లాటరీ ఫలితాల ప్రచురణ, మే ఒకటి నుంచి ఐదు వరకు విద్యార్థి ప్రవేశం (అడ్మిషన్) పాఠశాల యాజమాన్య నిర్ధారణ జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ మొత్తం ప్రభుత్వ నిబంధన ప్రకారంగా, షెడ్యూల్ ప్రకారంగా జరుగుతుందన్నారు.

# చిరుధాన్యాలతో ఆరోగ్యం సురక్షితం ఐసిడిఎస్ పిడి

బుక్కరాయసముద్రం మార్చి 23 ప్రభాతవార్త
చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం సురక్షితంగ ఉంటుందని ఐసిడిఎస్ పిడి శ్రీదేవి అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండలం కేంద్రంలోని గాంధీనగర్ లోని అంగన్వాడి కేంద్రంలో గర్బవతులకు బాలింతలకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. తనిఖీచేశారు.

# డిఐసిసిఐ (డిక్కీ) రాయలసీమ జోనల్ అధ్యక్షులుగా వెంకట రమణ కోలా నియామకం

అనంతపురం కల్చరల్, మార్చి 23 ప్రభాతవార్త
డిసిసిఐ (డిక్కీ) దళిత ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్‌గా కదిరికి చెందిన వెంకటరమణ కోలా నియామకం అయ్యారు. జాతీయ కమిటీ కార్యవర్గం జూమ్ మీటింగ్‌లో బుధవారం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. డిక్కీ ఫౌండర్ చైర్మన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత మిలింద్ కాంబ్లీ, జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత రవి కుమార్, నర్రా అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్ర కమిటీలు మాత్రమే ఉండేవని, దళిత వర్గాలలో పారిశ్రామిక అభ్యున్నతి తీసుకురావడానికి దేశ వ్యాప్తంగా జోనల్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు ప్రకటి ంచారు. రాబోయే పాతికేళ్లలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు పారిశ్రామికంగా బలోపేతం కావడానికి జోనల్ కమిటీలు విశేషంగా కృషి చేస్తాయని వారు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు జోనల్ కమిటీలు ఏర్పాటు చేసిన ట్లు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ రవికుమార్ నర్రా పేర్కొన్నారు. రాయలసీ మ జోనల్ కమిటీ అధ్యక్షుడిగా వెంకటరమణ కోలాను నియ మిస్తున్నట్లు ఆయన ప్రకటిం చారు. నూతనంగా జోనల్ ప్రెసిడెంట్‌గా నియమితులైన వెంకట రమణ మాట్లాడుతూ .. వ్యాపార, వాణిజ్య రంగంలో ఆసక్తి కలిగిన నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లోని దళిత నిరుద్యోగులను గుర్తించి వారికి తగిన నైపుణ్యం కల్పించి వ్యాపార వేత్తలుగా తీర్చి దిద్దుటకు తాను కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఆశీర్వాదంకి, జాతీయ అధ్యక్షులు రవికుమార్ న ర్రాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



వెంకటరమణ కోలాను అభినందిస్తున్న దృశ్యం

# జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.రాము నియామకం

అనంతపురం టౌన్, మార్చి 23 ప్రభాతవార్త
జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.రాము నియమించినట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. బిసి సంక్షేమ సంఘంలో రాష్ట్ర నాయకులు కె.రాము చాలా చురుకుగా బిసి ఉద్యమాలలో పాల్గొంటూ, బిసి సమాజాన్ని చైతన్యం పరుస్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా కె.రాము మాట్లాడుతూ.. త్వరలో అన్ని నియోజకవర్గ, మండల కమిటీలు పూర్తి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో సంఘాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్తానని వ్యక్తం చేశారు. జాతీయ బిసి సంక్షేమ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా నా నియామకానికి సహకరించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యకి, జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణకి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు భూపేష్, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రజాకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంద గోపాల్, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.


కె.రామును సన్మానిస్తున్న ఆర్.కృష్ణయ్య

# పంచుమట్టి అనురాధ విజయం చారిత్రాత్మక విజయం
## - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్యంగా 23 ఓట్ల మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందిన పంచుమట్టి అను రాధ విజయవం చారిత్రాత్మక విజయం అని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. మొన్న పట్టభద్రుల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి నేడు పంచుమట్టి అనురాధ 23 ప్రథమ ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించినందుకు పంచుమట్టి అనురాధకు శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు ఆయన పేర్కొన్నారు.


దండు శ్రీనివాసులు

# నారా లోకేస్ శిభిరం వద్ద యువగళం యువకులు సంబరాలు

కదిరి, మార్చి 23 ప్రభాతవార్త
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పంచుమర్తి అనురాధ విజయం సాధించడంపై గురువారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శిభిరం వద్ద యువగళం యువకులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంపట్ల, ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం సాధించడంపై ప్రభుత్వానికి గడ్డుకాలం ఏర్పడిందని సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినాదాలతో హోరెత్తి ంచారు. అయితే శిభిరం వద్ద డీజే సౌండ్స్ పెట్టడంపై సిఐ నిజరంజన్‌రెడ్డి, ఎస్ఐ గోపి, లింగన్నలు అక్కడికి చేరుకుని డిజె సౌండ్స్ నిషేదమంటూ వెంటనే ఆపాలని చెప్పడంతో వారు సంబరాలు ఆపేశారు.


ఎమ్మెల్సీ గెలుపుపై సంబరాలు చేసుకుంటున్న యువగళం యువకులు

# కేశఖండన కార్యక్రమానికి హాజరైన టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త
మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామానికి చెందిన దేవరకొండ సుధీర్-గీత కుమారుడు దేవరకొండ ఆర్యన్‌తేజ్ కేశఖండన కార్యక్రమానికి గురువారం టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు హాజరై చిరంజీవి ఆర్యన్‌తేజ్‌ను ఆశ్వీరది ంచారు. ఆయన వెంట టీడీపీ తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప, రాష్ట్ర టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీనరసింహ, పెద్ద నాగముని, బిసి సెల్ కోయగూర పెద్దన్న, బండమీదపల్లి చెంద్రాయుడు, ఎరిస్వామి, దాల్ వీరనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


దేవరకొండ సుధీర్ కుటుంబ సభ్యులతో ఎంఎస్.రాజు

# కెజిబివిలో ప్రవేశాల కొరకు దరఖాస్తు స్వీకరణ
## కెజిబివి ఎస్ఓ ఝాన్సీ

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6, 11 తరగతుల ప్రవేశాల కొరకు, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శింగనమల కెజిబివి ఎస్ఓ ఝాన్సీ పేర్కొన్నారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరంకుగాను ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు ఈ నెల 27వ తేది నుంచి ఏప్రిల్ 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అనాధలు, బడి బయటి పిల్లలు, డ్రాపౌట్స్, పేద ఎస్సీ, ఎస్టీ బిసి, మైనార్టీ, బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు అడ్మిషన్ కోసం పరిగణిస్తామని తెలిపారు. ఎందుకైనా విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరుగుతుందని, సంబంధిత పాఠశాల బోర్డులో నేరుగా చూడవచ్చని మరిన్ని వివరాల కొరకు 9493364849కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.


కెజిబివి ఎస్ఓ ఝాన్సీ

# నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త
యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్రం అనంతపురం జిల్లా, ప్రభుత్వ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వుక్రవారం జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని డ్రామా హాలు ప్రభుత్వ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఇందులో జి20 సదస్సుకు సంబంధించి వసుదైవ కుటుంబం ఒకే భూమి ఒకే కుటుంబం ఒకటే భవిష్యత్తు అనే నినాదాన్ని గురించి, వై20, ఇంటర్నషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్, యువత స్కిల్స్, లేబర్ వెల్ఫేర్, బేటి బచావో బేటి పడావో, స్టార్ట్ అప్ ఇండియా, హెల్త్, డిజిటల్ ఇండియా ఎడ్యుకేషన్, సైన్స్, టెక్నాలజీలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు వాటి అమలు, ఉపయోగాలు, రాజకీయాలలో యువత పాత్ర స్వచ్ఛ భారత్, ఆయుష్మాన్ భారత్, వంటి అంశాలపై యువతి యువకులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అనంతపురం జిల్లా ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు పాల్గొంటారని తెలిపారు.

# క్షయను అంతం చేయవచ్చు
## - కిమ్స్ సవేరా పల్మోనాలజిస్టు డా.సువర్ణ లక్ష్మి

అనంతపురం సిటీ, మార్చి 23 ప్రభాతవార్త
క్షయ వ్యాధి (టిబి)ని అంతం చేయవచ్చునని కిమ్స్ సవేరా ఆసుపత్రి పల్మోనాలజిస్టు డా.సువర్ణలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షయవ్యాధి వల్ల ప్రతి యేటా 13 లక్షల మంది ప్రపంచ వ్యాప్తంగా మరణిస్తున్నారని, ఇందులో 23 శాతం శాతం మంది భారతదేశా నికి చెందినవారే ఉన్నారన్నారు. క్షయవ్యాధి బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ప్రధానంగా ఊపిరి తిత్తులపై ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. పౌష్టికా హార లోపం, మధుమేహం, క్యాన్సర్, హెచ్ఐవి రోగులు, పొగాకు వాడే వ్యక్తులు వంటి బలహీనమైన రోగ నిరోధక శక్తి ఉన్న వారిపై క్షయవ్యాధికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. సరైన మం దులతోపాటు సరైన చికిత్స జీవన శైలిలో మార్పులు క్షయవ్యాధి నివారణకు దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం వల్ల క్షయ వ్యాధిని నివారించ వచ్చని వైద్యుల సూచనలు పాటిస్తే క్షయ వ్యాధి నుంచి విముక్తి పొంద వచ్చని ఆమె పేర్కొన్నారు.


డా.సువర్ణ లక్ష్మి

# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసిన పామిడి వీరా
## - గెలుపే లక్ష్యంగా ముందుకెళ్ళండి దిశానిర్దేశం చేసిన జగన్మోహన్‌రెడ్డి

పామిడి, మార్చి 23 ప్రభాతవార్త
రాబోవు ఎన్నికల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్ళాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆపార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు గురువారం తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసి పార్టీ నిర్మాణం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళం, రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపుకు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ నివేదికను అందజేశారు. జిల్లాలో పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్న జగన్మోహ న్‌రెడ్డి ప్రత్యేకించి గుంతకల్లు నియోజకవర్గంలో ఎమ్మెల్యేతో సహా శ్రేణులంతా సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలు సాధిస్తున్న ప్రగతిని ప్రజలకు తెలియజేయాలని సూచించటం జరిగింద న్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మాణం చేస్తూనే ప్రజలతో మమేకం కావాల ంటూ రాబోవు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివి ధానాలను వివరించినట్లు పామిడి వీరాంజనేయులు తెలియజేశారు.


ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసిన పామిడి వీరాంజనేయులు

### సైనికుడిలా పోరాడుతా జగన్‌ను తిరిగి సిఎంగా చేస్తాం

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భవించిందని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వారా జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉంటారని పామిడి వీరాంజనేయులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టిని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారన్నారు. నేను ఎప్పటికీ వైసీపీకి విధేయు డనేనని పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తూనే జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు సైనికుడిలా పోరాడుతానని ఆయన వెల్లడించారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి సప్తాహం

అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో
శ్రీరామనవమిని పురస్కరించుకుని అశోక్‌నగర్‌లోని హరిహర దేవాలయంలో తృతీయ శ్రీరామనవమి సప్తాహం గురువారం నుంచి ఈ నెల 29 వరకు 7 పగళ్ళు, 7 రాత్రిళ్లు నిర్విరామంగా అఖండ శ్రీరామనామ సంకీర్తన అనంతపురం పట్టణంఓలని భక్త బృందంచే , వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్త బృందాలచే నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా ఉదయం 5 గంటలకు హరినాథ సిటిఓ ప్రారంభించారు. సత్యసాయి సేవా సమితి, గోవింద వాసవి భజన మండలి, శ్రీహరిహర లలిత సత్యదేవ కోలాట కమిటీ, హరిహర రామభక్త మండలి, విశ్వహిందూ పరిషత్, సౌందర్య లహరి భక్త బృందం, వారి హరిలలిత పరమేశ్వర మహిళా మండలి, కోదండ రామ స్వామి దేవాలయ భక్త బృందం, పాతూరు, వాసవి భజన మండలి, జాన పద వృత్తి కళాకారుల సంఘం, తదితర భజన బృందాలు ఈ 7 రోజుల సప్తాహంలో పాల్గొంటాయి. ఈ కార్యక్రమంలో హరిహర దేవాలయం కార్యవర్గ సభ్యులు, సాయిట్రస్టు బృందాలు పాల్గొన్నారు. ఈ 7 రోజుల పాటు ప్రతి నిత్యం భోజనాలను, ప్రసాదం అనంతపురంలోని వివిధ క్యాటరింగ్ సంస్థల వారు, సాయిట్రస్టు వారు అందిస్తున్నారు.

# దాడి కేసులో నిందితుల అరెస్టు

ఆత్మకూరు, మార్చి 23 ప్రభాతవార్త
మండల పరిదిలోని పి.యాలేరుకు చెందిన గొల్ల తిమ్మరాజుపై దాడికి పాల్పడ్డ బోయ గణేష్, బోయ అక్కులన్న, నేసే వెంకటరాముడు, చాకలి మధుసూదన్, వడ్డే చిరంజీవిలను గురువారం అరెస్టు చేసి వారు ఉపయోగించిన బొలెరో వాహనం, కట్టెలు, రాళ్ళను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ రంగడుయాదవ్ తెలిపారు. ఈనెల 15న సాయంత్రం పొలంలో వేరుశెనగ పంటకు కాపలా వుండగా బోయ గణేష్ మరో ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు నాపై దాడి చేసి చంపటానికి ప్రయత్నించారంటూ పి.యాలేరుకు చెందిన గొల్ల తిమ్మరాజు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. దీంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి గొల్ల తిమ్మరాజుపై దాడికి పాల్పడ్డ బోయ గణేష్, బోయ ఆత్మకూర్ అక్కులన్న, నేసే వెంకటరాముడు, చాకలి మధుసూదన్, వడ్డే చిరంజీవిలను జాతీయరహదారి సమీపంలో ఎస్ఎస్ఎస్ దాభా వద్ద అరెస్టు చేయటం జరిగిందన్నారు. గొల్ల తిమ్మరాజు ఇంటిలో ఉన్నటువంటి డబ్బును అపహరించాలన్న ఉద్దేశ్యంతో ముఠాగా ఏర్పడి ఆయనను చంపాలని దాడి చేసి గాయపరటం జరిగిందన్నారు. ఇదేకేసులో పరారీలో ఉన్నటువంటి శేఖర్‌ను త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్ఐ రంగడుయాదవ్ వెల్లడించారు.